## ఆరోగ్యం మీ చేతుల్లో



**మద్రిపాడు (నవభూమి )న్యూస్ :** ఉపాధి హామీ పథకం ఏపీఓ వెంకటనారాయణ, వెలుగు ఏ పి ఎం బుజ్జమ్మ, ఖాదర్ పూర్ ఐసిఆర్‌పి నవ్య, వెంకట సుధ మండల కేంద్రమైన మద్రిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం పండించిన కూరగాయలు ఉపాధి హామీ పథకం ఏపీవో వెంకటనారాయణ, తెలుగు ఏపీఎం బుజ్జమ్మ,ఖాదర్పూర్ ఐ సి ఆర్ పి నవ్య, బ్రాహ్మణపల్లి వెంకట సుధా ఆధ్వర్యంలో తోటకూర పాలకూర, గోగాకు, వంకాయ లు చిక్కుడుకాయలు అమ్మడం జరిగింది ఈ సందర్భంగా, ఉపాధి హామీ పథకం ఏపీవో వెంకటనారాయణ మాట్లాడుతూ పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు తినడం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు ఈ రోజుల్లో విపరీతమైన రసాయ ఎరువులు తో పండించిన పంటలు తిని మన ఆరోగ్యాన్ని అనారోగ్యం బారిన పడుతున్నాం దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక సుదీర్ఘ ఆలోచనతో సేంద్రీయ వ్యవసాయంతో పంటలు పండించి తినడం వల్ల మన ఆరోగ్యం కొంతమేరైనా కాపాడుకోవచ్చని తెలిపారు. వెలుగు ఏపీఎం బుజ్జమ్మ మాట్లాడుతూ పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు తినడం వల్ల మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని తెలిపారు అంతేకాకుండా మీరు కూడా ప్రతి ఒక్కరు మీ ఇల్లు ఆవరణంలో కాళీ ప్రదేశం ఉంటే కూరగాయ విత్తనాలు గోగాకు, తోటకూర పాలకూర పెంచుకుంటే మంచి ఆహారాన్ని పొందచ్చని డబ్బులు ఆదా చేయొచ్చని అలాగే ప్రతి సోమవారం పకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు మద్రిపాడు పలు ప్రభుత్వ కార్యాలయంలో పకృతి వ్యవసాయ సిబ్బందిలు కూరగాయలు తీసుకొని వస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే గత సోమవారం కొన్ని కూరగాయలు మేము తీసుకెళ్లడం జరిగింది దుకాణంలో కూరగాయలకి పకృతి వ్యవసాయం పండించిన కూరగాయలకి తేడా ఉందని రుచికరంగా ఉందని ఈ విధంగా మనం ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయం సిబ్బంది వెలుగు, ఉపాధి హామీ పథకం అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## ఏలూరు జిల్లా నూతన కబడ్డీ సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**దెందులూరు ఆగస్టు 25 నవభూమి:** ఏలూరు స్థానిక కొప్పుల వెలమ కళ్యాణమండపం నందు ఆంధ్ర కబాడీ అసోసియేషన్ మరియు శాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా నూతన కబాడీ సంఘం కార్యవర్గం ఎన్నిక లను ఘనంగా నిర్వహించారు..ఈ ఎన్నికల్లో భాగంగా ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ వర్కింగ్ అధ్యక్షులు ఎన్.అర్జున్ రావు,సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్,రిటైర్డ్ జడ్జ్ కె.రామారావు,జిల్లా లోని కబడ్డీ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సంఘం ఎన్నికవ్వడం నిర్వహించారు.ఈ ఎన్నికలలో ఏలూరు జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు మరడాని అచ్యుతరావు,అధ్యక్షులుగా మండవల్లి శ్రీనివాసరావు కార్యదర్శి,కొమ్మంటి రంగారావు కోశాధికారి,ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకా రంగారావు,వైస్ ప్రెసిడెంట్,డాక్టర్ పి.ఎస్. సుధాకర్,అడపా రామకృష్ణ సంయుక్త కార్యదర్శులుగా,బి. సుబ్రహ్మణ్యం,శ్రీమతి గంగా చెల్లమ్మ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా శ్రీమతి టి.సత్యవతి,టి.శివ నాగరాజు వార్లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ ఎన్నికలలో కన్వీనర్ గా రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి గిరిరాజు వ్యవహరించారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మారడాని అచ్యుతరావు వారిని కార్యవర్గ సభ్యులను అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు, గౌరవ అధ్యక్షులు ఎస్ఎం అక్బర్, కొమ్మా నాగరాజు,విశ్వనాథం మాధవరావు,మహిళా వాకర్ అధ్యక్షురాలు శ్రీమతి తానికొండ మేరీ మాణిక్యం,గొంతిన రామకృష్ణ,జల్లా వీరభద్రరావు, జంపా సూర్యనారాయణ, ఏసుబాబు,పిల్లా అప్పారావు,ఏ ఎస్ ఆర్ లవ్లీ లగ్జరీ వాకర్స్ సభ్యులు తదితరులు అభినందించారు.మరడని అచ్యుత రావు మాట్లాడుతూ మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన సభ్యులను మాకు అభినందనలు తెలిపిన వాకర్స్ మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## నందమూరి బాలకృష్ణకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు



**దెందులూరు ఆగస్టు 25 నవభూమి :** భారతీయ సినిమా రంగంలో అగ్ర కథానాయకుడు ?నందమూరి బాలకృష్ణకు లండన్ కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ గోల్డ్ ఎడిషన్ లో చోటు దక్కడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవం పొందిన తొలి నటుడుగా బాలకృష్ణ నిలవటం తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు.తన తండ్రి ఎన్టీఆర్ గారి పేరు ప్రతిష్టలను నిలబెడుతూ, సినీ రంగంతో పాటు రాజకీయ, సేవా రంగాల్లో కూడా ఎదురులేకుండా దూసుకుపోతున్న బాలకృష్ణ గారిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.1975లో వచ్చిన అన్నదమ్ముల అనుబంధం' చిత్రం నుంచి ఇటీవలే వచ్చిన డాకూ మహారాజ్ వరకూ హీరోగా 50 ఏళ్ల సినీ ప్రస్థానంలో 109 సినిమాలలో నటించిన పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని ఏలారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐజేయుకు విన్ రాజు, ఊర్ల శ్రీనివాస్ నామినేషన్లు



**దెందులూరు ఆగస్టు 25 నవభూమి:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐ జే యు సభ్యులుగా ఏలూరు జిల్లా నుండి సిటికెబుల్ (విన్) రాజు, ఉర్ల శ్రీనివాస్ సోమవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో నామినేషన్లు దాఖలు చేశారు .ఐ జే యు రాష్ట్ర ఎన్నికల అధికారి మీరా,అసిస్టెంట్ ఎన్నికలు అధికారి ఎస్. కే బాబు గారికి నామినేషన్లు అంద చేసిన రాజు శ్రీనివాస్ఏలూరు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**అనంతపురం-నవభూమి:** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు (25-08-2025) స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ పాల్గొన్నారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ 60 పిటీషన్లు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూలి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారులి చట్టపరంగా పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని... నిర్దేశిత గడువు లోపే ఫిర్యాదులకు పరిష్కారం చూపించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.చట్ట పరిధిలో, పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజల సమస్యలపై పోలీస్ విభాగం బాధ్యతగా స్పందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# లిక్కర్ చార్జిషీట్లపై ఏసీబీ కోర్టు అభ్యంతరాలు

**విజయవాడ-నవభూమి:** మద్యం కుంభకోణం కేసులో సిట్ దాఖలు చేసిన రెండు చార్జిషీట్లపై ఏసీబీ కోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ రెండు చార్జిషీట్లపై మొత్తం 21 అభ్యంతరాలకు మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని దర్యాప్తు అధికారికి న్యాయాధికారి పి.భాస్కరరావు సోమవారం మెమో జారీ చేశారు. నిందితులందరికీ ఈ కేసుకు సంబంధించిన కాపీలు అందించారా అని కోర్టు ప్రశ్నించింది. అవినీతి నిరోధక చట్టం ఈ కేసుకు ఎలా వర్తిస్తుందో తెలియజేయాలని అడిగింది. ఇప్పటివరకు ఎంతమంది సాక్షులను సిట్ విచారించిందో తెలియజేయాలని, ఎంతమంది సాక్షుల నుంచి సీఆర్పీసీ 161 వాంగ్మూలం నమోదు చేశారు అని ప్రశ్నించింది. రెండు చార్జిషీట్లలో ప్రిలిమినరీ/ఫైనల్ చార్జిషీట్ అని చెప్పలేదన్న విషయాన్ని గుర్తు చేసింది. ఫోరెన్సిక్ నివేదికలు కోర్టుకు సమర్పించకుండా చార్జిషీటు ఎలా అర్హత పొందుతుందని అడిగింది. కేసులో 7 నుంచి 15 మంది వరకు ఉన్న నిందితులను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని మెమోలో ప్రశ్నించింది. చార్జిషీట్‌లో ప్రేయర్ పోర్షన్ సరిగ్గా సమర్పించాలని సిట్‌ను న్యాయాధికారి భాస్కరరావు ఆదేశించారు. కాగా, మద్యం కుంభకోణంలో దాఖ లు చేసిన రెండు చార్జిషీట్ల కాపీలను పెన్‌డ్రైవ్‌లో నిందితులకు అందజేయాలని సిట్ నిర్ణయించింది. మొత్తం 11 పెన్‌డ్రైవ్‌ల్లోకి చార్జిషీట్లను కాపీ చేసి వాటిని న్యాయాధికారి పి.భాస్కరరావుకు చూపించారు. ఇక, మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రిమాండ్ పొడిగింపునకు సంబంధించి సిట్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. ఇక చెవిరెడ్డి దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్ల విచారణను వాయిదా వేసింది.

# మంగళాద్రికి మహర్దశ..



**మంగళగిరి-నవభూమి:** మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి దివ్య క్షేత్రాభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధమైంది. దాదాపు ఎనిమిది నెలలుగా వివిధ కోణాల్లో చర్చించి, పరిశోధించి దీన్ని రూపొందించారు. మంగళాద్రి దివ్యక్షేత్రం అభివృద్ధిని చాలెంజ్‌గా స్వీకరించిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేశ్.. దేవదాయ, పర్యాటక, అటవీ, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, రెవెన్యూ శాఖలతో 20 సార్లకుపైగా సమావేశమయ్యారు. ఎట్టకేలకు హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎంజీ డిజైన్ ఇంక్ ఆర్కిటెక్చర్ సంస్థ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దీనిప్రకారం మొత్తం క్షేత్రాభివృద్ధికి రూ.147.53 కోట్లు అవసరమని అంచనా వేశారు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. దీంతోపాటే దిగువ సన్నిధి ఆసాంతాన్ని జీర్ణోద్ధరణ చేసేందుకు మరో రూ.7 కోట్ల దేవదాయశాఖ ని?ధులను సమాంతరంగా ఖర్చు చేయాలని నిర్ణయించారు. అంటే మొత్తం క్షేత్రాభివృద్ధికి రూ.155 కోట్లు ఖర్చు చేయనున్నారు.

మాస్టర్ ప్లాన్ ప్రకారం మంగళగిరి కొండ చుట్టూ 3/4 వంతు భాగంలో పాత, కొత్త హైవేలను కలిపేలా వంద అడుగుల రోడ్డును 3.47 కిలోమీటర్ల మేర కొత్తగా నిర్మిస్తారు. ఈ పనులకు మొత్తం రూ.40.42 కోట్లు అవుతాయని అంచనా వేశారు. దిగువ సన్నిధికి తూర్పు వైపు ప్రాంతం అభివృద్ధికి రూ.60 కోట్లు, దిగువ సన్నిధిలో ప్రధానాలయ విమాన గోపురం, అమ్మవారి విమాన శిఖరం, శ్రీకృష్ణదేవరాయ ముఖ మండపం, వాహన శాల, యాగశాలను పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ఆలయ నిధులు రూ.7 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఎగువ సన్నిధిలో అభివృద్ధి పనులను రూ.11.20 కోట్లు, కొండ శిఖర భాగంలో ఉన్న శ్రీ గండాలయస్వామి సన్నిధి అభివృద్ధికి రూ.1.80 కోట్లు, పెదకోనేరు ఆధునీకరణకు రూ.3.80 కోట్లు, దిగువ సన్నిధిలో గోపురాలు, ప్రహరీ మరమ్మతులు, తాగునీటి వసతి, ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం రూ.3.75 కోట్లు వెచ్చిస్తారు. మంగళగిరి ఎయిమ్స్ వెంబడి ఇప్పటికే ఉన్న ఎకో పార్కును రూ.12.03 కోట్లతో మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ అభివృద్ధికి కావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కీ కింద రాబట్టేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. ఈ పథకం కింద సుమారు రూ.100 కోట్ల వరకు మంజూరయ్యే అవకాశాలున్నాయి. మిగతా నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది.

# టిడిపికి కార్యకర్తలే శ్రీరామరక్ష

◆ పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేస్తాం ◆ అత్యంత పారదర్శకంగా జిల్లా కమిటీ ఎన్నిక



**పుట్టపర్తి ఆగస్టు 25 నవభూమి బ్యూరో:** సత్యసాయి పుట్టపర్తి జిల్లా టిడిపి జిల్లా టీడీపీ కమిటీ ఎన్నికపై పుట్టపర్తి టిడిపి జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు అంజనప్ప అధ్యక్షతన సోమవారం హిందూపురం పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర హిందూపురం పార్లమెంట్ కమిటీ సభ్యులుగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కమిటీ సభ్యులుగా అగ్రిమిషన్ రాష్ట్ర వైస్ చైర్మెన్ మద్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి పార్టీ అధ్యక్షులు అంజనప్ప ,సత్యసాయిజిల్లా ఎమ్మెల్యేలు రాష్ట్రమంత్రి సవిత ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి ,పరిటాల సునీత , ఎమ్మెస్ రాజు ,కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప , ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ,ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ తో పాటు టిడిపి అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు టీజీ భరత్ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు , మద్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అన్నారు. వైసీపీ పాలల్లో అనేక క్రమ కేసులు బనాయించినప్పటికీ వాటన్నింటిని తట్టుకొని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల్లా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,లితెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి కార్యకర్తలు ప్రతి ఎన్నికల్లో అండగా ఉన్నారని అందుకు ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి ,వేధించినప్పటికీ వాటికి ఏమాత్రం భయపడకుండా టిడిపి విజయమే ధ్యేయంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం టిడిపి కార్యకర్తలు పని చేశారని తెలిపారు. పార్టీకి పనిచేసిన ప్రతి కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి అలాంటివారికి ప్రభుత్వంలో పెద్దపీట వేసిందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు మరువలేమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ ,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని తెలిపారు. టిడిపి జిల్లా కమిటీలో ఎంతో పారదర్శకంగా అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పించేలా పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీ వేసి జిల్లా టీడీపీ అధ్యక్షునితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులను ఎంపిక చేస్తోందని తెలిపారు . సామాన్య కార్యకర్తలకు కూడా టీడీపీపార్టీ గుర్తించి ఈ కమిటీల్లో ఎంపిక చేసి పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఎంతో నిబద్ధతతో ,క్రమశిక్షణకు పెద్దపీట వేసిందని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. అదే విధంగా సినీ హీరో



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్లు సినీ రంగ ప్రస్థానం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ గారికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే గోల్డ్ ఎడిషన్లో చోటు సంపాదించడం ఎంతో అభినందనీయమని ఆయనకు ప్రత్యేకంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, టిడిపి బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ఇతర వర్గాల పేద పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేపట్టిందని తెలిపారు. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదిలోపే అమలు చేసి సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని కొనియాడారు. కార్యకర్తల కష్టంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కార్యకర్తలే టీడీపీకి కొండంత బలం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. సినీ అగ్రహీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఓల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో యూకే గోల్డ్ ఎడిషన్లో చోటు సంపాదించినందుకు ఎమ్మెల్యే బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రజా ప్రతినిధులు టిడిపి మండల కన్వీనర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు, బూత్ కమిటీ యూనిట్ ఇన్చార్జిలు ,క్లస్టర్ ఇంచార్జిలు ,కార్యవర్గ సభ్యులు పార్టీ అనుబంధ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజవర్గం ముఖ్య నాయకులతో చింతమనేని సమీక్ష సమావేశం

### పలువురుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత





**దెందులూరు ఆగస్టు 25 నవభూమి:** తెలుగుదేశం పార్టీతోపాటు ప్రభుత్వాన్ని మరింత బలే పెతం చేసేందుకు ప్రజాప్రతినిధులు బ్యాంక్ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు అవకాశం ఉన్న వరకు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులందరికీ అందే విధంగా పర్యవేక్షణ చేసి ప్రజల్లో నిత్యం ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దెందులూరు నియోజకవర్గ దుగ్గిరాల క్యాంప్ కార్యాలయంలో ఉదయం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అందజేశారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం దెందులూరు నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు బ్యాంక్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, జోగన్నపాలెం సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ పసుమర్తి మధుబాబు,మందూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్, దెందులూరు బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి బొడ్డేటి మోహన్ బాబు తో పాటు కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చిన్నారావు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దళిత సేన కార్యకర్తల సమావేశంలో సంక్షేమపెన్షన్లు వెంటనేవిడుదల చేయాలి

### దళిత సేన డిమాండ్




**దెందులూరు ఆగస్టు 25 నవభూమి:** తూర్పుగోదావరి జిల్లా దళిత సేన కార్యకర్తల సమావేశం నల్లజర్ల మండలం ఆవపాడు గ్రామంలోజరిగింది ఈ సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన వృద్ధులకు, విడోలకు, వికలాంగులకు, డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టే చర్మకారులకు సంక్షేమ పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యవసరదారులు కు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు వారి యొక్క జీవన ఆధారాన్ని మెరుగుపరచుటకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు వెంటనే సంక్షేమ పెన్షన్లు విడుదల చేయుటకు చొరవ తీసుకోవాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా జగజ్జీవన్ రామ్ చర్మకారుల కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు దొండపాటి సువర్ణ రాజు అదే విధంగా నల్లజర్ల మండల ఇంచార్జ్ కునుపాము దేవదాసు ఊటూరు మండల ఇంచార్జ్ సెనగల అప్పారావు ప్రధాన కార్యదర్శి కృష్ణ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటర్ సైకిల్‌పై వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

### అపన్న హస్తం అందించడంలో చింతమనేనికి ఎదురులేదంటూ కార్యకర్తల సంబరాలు

**దెందులూరు ఆగస్టు 25 నవభూమి :** పెదవేగి మండలం జానంపేటలో ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈడ హరిబాబు గారికి రూ. 53,000, సొంటి రాంబాబు గారికి రూ. 42,000 , రాజవరపు కేశవ గారికి రూ.44,600 మంజూరైన చెక్కులను బాధితుల ఇంటి వద్దకే స్వయంగా మోటార్ సైకిల్ తోలుతూ వెళ్లి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధితులకు నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ బాండ్లను స్వయంగా అందజేశారు.



## తొలగించిన దివ్యాంగుల పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలి



**బాపట్ల - నవభూమి :** తొలగించిన దివ్యాంగుల పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలని ?మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక లో వికలాంగులు పార్టీ నాయకులు తో కలసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం అందజేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద విలేకరులు తో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం బాపట్ల నియోజకవర్గం లో దివ్యాంగుల పింఛన్లు తొలగింపు కు వికలాంగుల వికలాంగత్వం పర్సంటేజ్ తగ్గించి నోటీసులు పంపించడాని ఆయన తీవ్రంగా ఖండించారు. జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో వికలాంగుల పూర్తి ఆధారాలతో వికలాంగుల పెన్షన్లు తొలగింపు విషయం కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి వివరంగా తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఎవరీ పెన్షన్లు తొలగించరు ప్రతి ఒక్కరు కూడా వెరిఫికేషన్ చేయించుకోవాలని చెప్పడం జరిగింది.

మొదటి తేదీన అందరికి పింఛన్లు వస్తాయని కలెక్టర్ భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, చల్లా రామయ్య, ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా, తన్నీరు అంకమ్మ రావు, కొక్కిలి గడ్డ చేంచయ్య,బోలిమేర అనిల్ కుమార్, ఏడుకొండల రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు,దివ్యాంగుల తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు అన్ని ప్రభుత్వ ట్రాఫిక్ అనుమతులు సక్రమంగా రికార్డులు కలిగి ఉండాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ జగదీష్ బాబు



**దెందులూరు ఆగస్టు 25 నవభూమి:** లారీ , వ్యాన్ తో పాటు అన్ని రకాల వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను డ్రైవింగ్ లైసెన్స్ తో సహా కలిగివుండి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఏలూరు దెందులూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ జగదీష్ బాబు అన్నారు. సోమవారం 16 నెంబర్ జాతీయ రహదారి కలపర్రు, అప్పన్న వీడు సోమవారపు పాడు ఆశ్రమం దెందులూరు గుండుగోలను సత్యనారాయణపురం అడ్డరోడ్డు వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించారు. అతి వేగంగా వెళుతున్న రికార్డులు సక్రమంగా లేని వారికి అపరాధ రుసుం వేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ జగదీష్ బాబు మాట్లాడుతూ వాహనాలను మద్యం తాగి నడిపిన నిబంధనలకు వ్యతిరేకంగా వేగంగా వెళ్లిన ఓవర్ లోడ్ తో వెళ్లిన రవాణా శాఖ చర్యలు తీసుకుంటుందని తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని వాహనదారులకు సూచించారు. క్షేమంగా జాగ్రత్తగా వాహనాన్ని నడిపి ఇంటికి చేరాలంటే రవాణా శాఖ ఒక ముఖ్య ఉద్దేశమని జగదీష్ బాబు అన్నారు

## అద్దంకి మెప్మాలో లోన్లు మంజూరుపై విచారణ జరపాలి



**అద్దంకి, ఆగస్టు 25 (నవభూమి)** పట్టణంలోని మెప్మా లో ఏం జరుగుతుందనే విషయం అంతు పట్టకుండా ఉంది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న మార్ట్ ను ఏర్పాటు చేశారు. ఒక్కో మహిళ నుంచి 150 రూపాయలు చొప్పున పెట్టుబడి గా 10 లక్షల కు పైగా కట్టించారు. తర్వాత మార్ట్ లో విభేదాలు కారణంగా అర్ధాంతరంగా మార్ట్ నిర్వహణను ఆపివేశారు. అప్పుడు గతంలో పనిచేసిన సీఎంఎంపై అభియోగాలు వచ్చి ఎంక్వయిరీ కూడా వేశారు. తర్వాత ఆ సిఎంఎం బదిలీపై వెళ్లారు. కానీ పొదుపు మహిళలకు ఇంతవరకు పెట్టుబడి నిధి అందలేదు. అయితే సరుకులకు సంబంధించి బిల్లులో కూడా తేడాలు ఉన్నాయని ఆరోపణలు ప్రస్తుతం వినిపిస్తున్నాయి. బయట షాపుల కంటే మార్ట్ నందు అధిక రెట్లకు విక్రయించారనే వార్తలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రస్తుతం మార్ట్ వ్యవహారం పట్టణంలో చర్చనీయాంశంగా మారడంతో సరుకుల బిల్లుల దగ్గర నుంచి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని పలువురు రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సరుకులు బిల్లులు ఎవరి పేరు మీద ఇచ్చారు, ఎంత రేటుకి కొనుగోలు జరిగాయి అనే విషయం విచారణలో బయటకు రావాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఇంచార్జ్ పిడి కూడా గత ఆరు నెలల నుంచి మెప్మా లో లోన్లు జరుగుతున్న తీరును పరిశీలించడం లేదని విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో బయటి జిల్లా మహిళలకు లోన్లు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని వీటిపై ఇంచార్జ్ పిడి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని వారు కోరుచున్నారు.

## కాశినాయన మండల ఎంపీడీఓ కార్యాలయంలో గోకులం ఏమ్ బుక్స్ మాయం

**కాశినాయన ఆగస్టు 25 (నవభూమి):** కాసినాయన మండలం గొంటువారి పల్లె గ్రామంలోని మినిగోకుళం క్రింద పశువుల షెడ్ నిర్మానం రైతులు నిర్మించుకోవడం జరిగినది. గొంటువారి పల్లె గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వార పండ్లతోటల పెంపకం చేసుకున్న రైతులకు బిల్లు సకాలంలో చెల్లించడం లేదు. నెల నెల రావలసిన వాచన్ వార్డు మరియు ఎరువులు బిల్లు షెడ్ నిర్మానంలు చేపట్టి ఇప్పటికీ పూర్తిగా 10 సంవత్సరం అవుతింది వాటికీ సంబంధించిన బిల్లును రైతులు కట్టిన %ణణ% చలానా అమౌంట్ ఇంతవరుకు పూర్తిగా చెల్లించలేదు. ప్రభుత్వం ఇప్పుడు చెల్లిస్తాము అని ముందుకు రావడం జరిగినది. ఇప్పుడు బిల్లు చేయడానికిగాను మా దగ్గర %వీ%బుక్స్ లేవు.ఎక్కడో ఉన్నాయ్ మాకు తెలియడం లేదు.అని ఉపాది %ూూూ% గారు తెలియజయడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. పశువుల షెడ్ నిర్మానం రైతులు ఎంబుక్స్ మరియు పండ్లతోటల పెంపకం బుక్స్ తెప్పించి మాకు రావలసిన %ణణ% అమౌంట్ మిగిలిన పెండింగ్ బిల్స్ పండ్లతోటల పెంపకం మరియు బ్లుండ్ ప్లాంట్ మొక్కలు చేసుకున్న రైతులకు బిల్లు పూర్తి చేసి మాకు న్యాయం చేయవలసినదిగా గొంటు వారిపల్లె గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం యందు స్పందన లో పిర్యాదు చేయడం జరిగింది



## రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులకు

# పెన్షన్ తొలగించిన కూటమి ప్రభుత్వం

- పెన్షన్ తొలగించిన దివ్యాంగులతో కలిసి కలెక్టరేట్‌కు కదిలిన శ్రీ సత్య సాయి జిల్లావైసీపీ అధ్యక్షురాలు
- అడుగడుగునా అడ్డగించిన పోలీసులు







**అనంతపురం ఆగస్టు 25 నవభూమి బ్యూరో :**జీవన ఉపాధి కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో దాదాపు 4.5 లక్షల దివ్యాంగులకు పెన్షన్లు తొలగించడంతో నేడు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ ఆఫీస్ నందు స్పందన కార్యక్రమంలో అర్హులైన దివ్యాంగులతో కలిసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేసి అర్హులైన దివ్యాంగులకు ప్రతి ఒక్కరికి తక్షణమే పెన్షన్ అమలు చేయాలని, లేకుంటే దివ్యాంగుల తరఫున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామన్న శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి పెనుగొండ నియోజవర్గ వైసీపీ ఇన్చార్జ్ఉషశ్రీ చరణ్ అన్నారు. ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోంది. విధి వంచితులైన వారి పట్ల మానవత దృక్పథంతో ఉండాల్సిన బదులు, వారిని తీవ్రంగా వేదిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం అత్యంత అన్యాయం..విధి వంచితులైన దివ్యాంగులు ప్రభుత్వం వారు ఇచ్చే పింఛన్ పైన ఆధారపడి జీవిస్తున్నారు, ఈ పెన్షన్ మీదే వారి బతుకు ఈడుస్తున్నారు అలాంటి వారి పెన్షన్లు కత్తిరించడం చాలా దారుణం మేము ఏం పాపం చేశామని మాకు అన్యాయం చేశామని దివ్యాంగులు బాధపడుతున్నారు...దివ్యాంగులు తమ రోజూ వారి జీవితం కోసం పింఛన్ పైన ఆధారపడుతున్నారు పెన్షన్ తొలగింపు వల్ల వారు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి కోల్పోయే ప్రమాదం ఉంది. కొందరు ఇప్పటికే ఆత్మహత్యలకు పాల్పడిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాం. మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన దివ్యాంగుల పెన్షన్ వెంటనే పునర్దించాలి, లేకుంటే భారీ ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు

# ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

- డివిజన్,మండల స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహణకు సిరియస్‌గా చేపట్టాలి
- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం,ఆగస్టు 25 నవభూమి:** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 516 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. సూపర్ - 6 సూపర్ హిట్ పేరుతో పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రజలు, తదితరులు పాల్గొనే ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జాయింట్ కలెక్టర్ ఇంచార్జిగా ఉంటారన్నారు. సీఎం పర్యటన కోసం అవసరమైన స్థల గుర్తింపు వెంటనే పూర్తి చేయాలన్నారు. ముందుగానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఇందుకు డిఆర్ఓ ఇన్చార్జిగా ఉండాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహణకు సీరియస్ గా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ఇందులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఏపీఐఐసీకి సంబంధించి కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామం వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ లో భూమి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టి అందుబాటులో ఉంచాలన్నారు. ఈపిటిఎస్ కు సంబంధించి కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ డేటా అప్లోడ్ ని పూర్తి స్థాయిలో చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్పిసిఐ పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. సానుకూల ప్రజా అవగాహనలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, మైన్స్ డిడి ఆదినారాయణ, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి నాగమణి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిటిసి వీర్రాజు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, రియాజుద్దీన్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

- రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు
- బ్రహ్మకుమారీస్ సెంటర్ ఇన్చార్జ్ బికె శారదా

**అనంతపురం ఆగస్టు 25 నవభూమి:** వినాయక చవితి , విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా అనంతపురం నగర సమీపంలోని కె వి ఎస్ నగర్ లోని బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. గత రెండు రోజుల నుంచి బ్రహ్మకుమారీస్ ట్రస్టు ఇంచార్జ్ బి కె శారద ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువకులు, డాక్టర్లు, అధికారులు విచ్చేసి రక్తదానం చేశారు. ఆదివారం రోజున 46 మంది యువకులు రక్తదానం చేశారు. రెండో రోజున 20 మందికి పైగా యువకులు, డాక్టర్లు, రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి శైలజ, ఆర్థోపెడిక్ సర్జన్ మహమ్మద్ గౌసు, ధన్వంతరి హాస్పిటల్ నుంచి శివకుమార్ , ఆయుర్వేదిక్ డాక్టర్ మాలిక్ డాక్టర్లు విజయ సాయి తదితరులు రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. పుట్టపర్తి, ధర్మవరం ప్రాంతాల నుంచి సిస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, రక్తదానం చేయడంవల్ల ఎంతోమంది వ్యక్తుల ప్రాణాలను కాపాడిన వారు అవుతామన్నారు. రక్తదానం మహా పుణ్య కార్యమని అన్నారు. రక్తదానం చేయడం వల్ల 24 గంటల్లోనే కొత్త రక్తం ఇంప్రూవ్ అవుతుందని ఎవరు భయపడాల్సిన పని లేదన్నారు. ఈ రక్తదాన శిబిరానికి తిరుపతి నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి రవి, జోత్స్న తోపాటు సిబ్బంది వచ్చి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ ట్రస్ట్ ఇన్చార్జ్ బి కె శారద రక్తం దానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్, ప్రజలు పాల్గొన్నారు.







## పిల్లల మృతిపై కలెక్టర్‌కు రజియా ఫిర్యాదు



**అద్దంకి, ఆగస్టు 25 (నవభూమి):** అద్దంకి మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన రజియా మైనింగ్ కు తీసిన నీటి కుంటలో పడి తమ ఇద్దరు చిన్నారులు చనిపోయిన తనకు ఎలాంటి సహాయం అందలేదని సోమవారం జై భీమ్ రావు భారత్ పార్టీ సమన్వయకర్త హేబేలు తో కలసి కలెక్టర్ వెంకట మురళికి ఫిర్యాదు చేశారు. కనీసం అధికారులు ఎవరూ కూడా తమ కుటుంబాన్ని పరామర్శించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమం మైనింగ్ తమ బిడ్డల చావుకు కారణం అని ఆమె కలెక్టర్ ఎదుట మొరపెట్టుకున్నారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

## అట్టహాసంగా రియాజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం








**ఒంగోలు, ఆగస్టు 25 (నవభూమి)** ఒంగోలు పట్టణంలోని ఏవన్ కన్వెన్షన్ హాలు నందు సోమవారం ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన షేక్ రియాజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత ఆర్భాటంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి,20 సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్, దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వల అనంతరం కార్యకర్తలు హర్షద్వానాలు నడుమ రియాజ్ అను నేను అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తన సహకారం రియాజ్ కు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. రియాజ్ సౌమ్యుడు అని అతని వ్యక్తిత్వం, జనసేన పార్టీ బలోపేతం వలన అతనికి పదవి వరించిందని మాగుంట ప్రశంసించారు. ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో రియాజ్ కు పదవి రావటం సంతోషంగా ఉందని అన్నారు. రియాజ్ పదవులకు ఆశపడే వ్యక్తి కాదని మొదటినుంచి జనసేనలో అంతఃకరణ శుద్ధితో పనిచేశాడని ఎమ్మెల్యే జనార్దన్ గుర్తు చేశారు. కొంతమంది కూటమి అధికారంలోకి వచ్చాక జనసేనలోకి వచ్చారని ఆయన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. రియాజ్ కు తమ ఎమ్మెల్యేలంతా ఎప్పుడు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం రియాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు తనపై పెట్టుకున్న నమ్మకం, పవన్ కళ్యాణ్ తనను నమ్మి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. కూటమి ఎమ్మెల్యేల సూచనల ప్రకారం నడుచుకొని ఒంగోలు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## కోటి రూపాయలు కట్టి మోసపోయాం..న్యాయం చేయండి

**నెల్లూరు,ఆగస్టు 25, (నవభూమి)::**వివిడ్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టండి.. ఆదాయం పొందండి అని వివిడ్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ప్రచారం చేసి.. సుమారు ఒక కోటి రూపాయలు డబ్బులు కట్టించుకుని.. ఆ కంపెనీ మోసం చేసిందని.. ఆ కంపెనీపై అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల ముందు బాధితులు సుబ్బరాయుడు, హసీనా వేడుకున్నారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్లో బాధితులు సుబ్బరాయుడు,హసీనా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని హైదరాబాదులో వివిడ్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉందని.. ఈ కంపెనీ నమ్ముకుని అనేక మంది బాధితులు సుమారు కోటి రూపాయలు డబ్బులు కట్టామన్నారు. ఆ కంపెనీకి డబ్బులు కట్టిన బ్యాంక్ రిసిప్ట్ కూడా తమ దగ్గర ఉన్నాయన్నారు. తాము పెట్టుబడి పెట్టిన డబ్బులకు ఇంతవరకు ఆ కంపెనీ బాధితులకు కట్టిన డబ్బులు కానీ,లాభం కానీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఆ కంపెనీకి డబ్బులు కట్టి చాలా నష్టపోయామని వాపోయారు. ఆ కంపెనీపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకనైనా ఉన్నత అధికారులు స్పందించి డబ్బులు కట్టిన బాధితులు బాధితులకు న్యాయం చేసి.. ఆ కంపెనీపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు సునీల్,మాల్యాద్రి,సర్దార్,బాధితులు, తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణపతిని ఉపయోగించటం మంచి సాంప్రదాయం. కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. ఆగస్టు 25.(నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రి ఉత్సవాలలో పర్యవనానికి హాని కలిగించకుండా మట్టి గణపతి ప్రతిమతో తయారుచేసిన విగ్రహాలను ఉపయోగించటం మంచి సాంప్రదాయ పద్ధతి అని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు మట్టి ప్రతిమను ఉపయోగించాలంటూ రూపొందించిన వినాయక చవితి ప్రచార గోడ పత్రికను కలెక్టర్ మహేష్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి ప్రతిమలతో తయారుచేసిన గణపతి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఉంటుందన్నారు రంగుల కోసం వాడే రసాయనాలు మానవా ఆరోగ్యానికి కూడా మంచివి కావని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలలో ఉండే రసాయనాలను నీటిలో ఉండే చేపలు ఇతర జీవులకు పర్యావరణానికి హాని చేస్తాయన్నారు మట్టి విగ్రహాల వాడితే నీటిలో సులభంగా కలిసి పోతాయని గోదావరి సముద్రాలు చెరువులు కొలుషితం కావన్నారు కాబట్టి ఇప్పుడు చాలా చోట్ల మట్టి గణపతులు అందుబాటులో ఉన్నాయని వాటిని కొనుగోలు చేయటం ద్వారా స్థానిక కళాకారులను అన్ని విధాల ప్రోత్సహించినట్లు ఉంటుందన్నారు మట్టి గణపతిని ఉపయోగించడం అనేది ఒక మంచి సంప్రదాయమన్నారు దీనిని అందరూ పాటిస్తే మన పర్యావరణానికి మన సాంప్రదాయాల నో కాపాడుకున్న వారమవుతామని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి శ్రీ అనిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి



**బాపట్ల - నవభూమి :** ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 190 వినతులు అందాయని, పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వాటిని జెసిబి లతో కూల్చివేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల,డి ఎల్ డి వో కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. స్వామిత్వ సర్వే పురోగతిపై ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. ప్రతిరోజు స్వామిత్వ సర్వేపై సమీక్ష నిర్వహిస్తానని, అందుకు అధికారులందరూ నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో నీడ్ బేస్డ్ సర్వేను 100% పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. తల్లికి వందనం పథకంలో ఈకేవైసీ పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్య తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు.గ్రామాలలో, మండలాలలో, పట్టణాలలో అధిక సంతానంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించి ఆడవారికి, మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొనుటకు ప్రోత్సహించి, ఆపరేషన్లు చేసిన డాక్టర్లకు, ఏఎన్ఎం లకు ప్రోత్సాహక నగదు చెక్కులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, డి ఎల్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతా పరిశ్రమలు రాబోతున్నాయి

**అనంత పురం ఆగస్టు 25 నవభూమి బ్యూరో :**అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ అధ్యక్షతన నిర్వహణ... సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక %‌ద% ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.ఇంచార్జి మంత్రి టిజి భరత్ ప్రెస్ మీట్ కామెంట్స్ - పరిశ్రమలు రాష్ట్రమంతా రాబోతున్నాయి.సత్యసాయి జిల్లాకు ఎక్కువగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే బెంగుళూరు సరిహద్దుగా ఉండడం సత్యసాయి జిల్లాకు కలిసివచ్చింది.. ప్రజా ప్రతినిధులు ఇచ్చిన లేఖలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పరిష్కరించాలి..రాష్ట్రంలో 10 లక్షల కోట్ల రూపాయలతో పరిశ్రమలను ఏర్పాటు చేయబోతున్నాం.. వాటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు కల్పించనున్నాం.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పరిశ్రమలన్నీ గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తాం..మంత్రి పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్ కామెంట్స్ ఇవాళ జిల్లా అభివృద్ధి పై రివ్యూ చేయడం జరిగింది.యూరియాపై ప్రతిపక్షాల ఆరోపణలు అబద్ధం- .గతంకంటే 5 వేల మెట్రిక్ టన్నుల ఎక్కువ యూరియా ఇచ్చాం..- 3850 కోట్ల హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులను రికార్డు స్థాయిలో 100 రోజుల్లో పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమం చేశాం.- కేవలం 3 నెలల్లో 35 కోట్లు ఖర్చు పెట్టి హెచ్ ఎల్ సిపనులు పూర్తి చేయగలిగాం.ఉచిత బస్సు గ్రాండ్ సక్సెస్ అయింది- సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభ అనంతపురం లో నిర్వహించుకోబోతున్నాం.కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి లో సామాన్యుడికి ఊరట కలిగేలా సంస్కరణలు తీసుకువస్తున్నారు. రాష్ట్రానికి ఆర్థిక భారం పడినా సరే సామాన్యులకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తామని సీఎం తెలిపారు.- గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం... అందుకే అప్పులు చేస్తున్నాం.- పోలవరాన్ని, అమరావతిని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, నేషనల్ హైవే లు, మెట్రోలు ఇలా అనేకం చేయబోతున్నాం..వికలాంగుల పెన్షన్ లపై చాలా క్లియర్ గా చెప్పాం.. కేవలం నోటీసులు మాత్రమే ఇచ్చాం. అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్ తొలగించం. యూరియా ఎక్కడైనా అక్రమ రవాణా జరిగితే వెంటనే విజిలెన్స్ అధికారులకి సమాచారం ఇవ్వాలి..- పీఎం ప్రోగ్రాం- ధన ధాన్య కృషి యోజన కింద వ్యవసాయ శాఖ సంబంధించి మన ఉమ్మడి అనంతపురము జిల్లా ఎంపిక అయిందని తెలపడానికి సంతోషిస్తున్న.





# అధికారం మారిన ఆగని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మార్కు దోపిడీ

- ◆ పనులు చక్క బెట్టుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ◆ సహకరిస్తున్న కొందరు కూటమి నాయకులు ◆ అంతప్రభుత్వ భూములు కొట్టేసే ఎత్తుగడే
- ◆ తెర ముందు సైనికులు . .కథ నడిపేది ప్రజా ప్రతినిధులు ◆ ఉద్యమ పార్టీ ముసుగులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా



**కాశినాయన ఆగస్టు 25( నవభూమి):**గత ఐదేళ్ల పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందిన కాడికి దోచుకున్నారు. సామాన్యులకు ముప్పు తిప్పలు పెట్టారు. ఆ ప్రభుత్వం పై విసిగిపోయిన జనం గత సార్వత్రిక ఎన్నికలలో కడప జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు గాను , 7 అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులకు పట్టం కట్టారు. గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రజా ప్రతినిధులు నాయకుల పై కఠిన చర్యలు తీసుకుంటారని అందరు భావించారు. కానీ ఉమ్మడి కడప జిల్లాలో కొన్ని నియోజవర్గాలలో అడపాదడపా కొంత మంది భూ అక్రమాలకు పాల్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే చర్యలు తీసుకున్న మాట వాస్తవం. గాని ఉమ్మడి కడప జిల్లాలో కాదు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నే అత్యధికంగా భూ ఆక్రమాలు , నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రణ, నకిలీ స్టాంపులు , నకిలీ రిజిస్ట్రేషన్లు బద్వేల్ నియోజకవర్గం లో జరిగినట్లు మరొక ఏ జిల్లాలోను , నియోజవర్గంలోను జరగలేదు అనేది రాష్ట్ర స్థాయిలో అందరికీ తెలిసిన సత్యం . కడప జిల్లాలో బద్వేల్ నియోజవర్గంలోని కొన్ని మండలాల తీరు దీనికి భిన్నంగా ఉన్నది. కొంత మంది కూటమి నాయకులను తెర ముందు పెట్టి తెర వెనుకలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిపిస్తున్నారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కాశినాయన మండలం లాంటి ప్రాంతంలో ముఖ్య నేతలే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా ఉంటున్నారు. అనే అంశంపై మండలంలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లా వెత్తాయి. దీనికి ప్రధాన కారణం బంధువుల పరంగా ఇరువురు కుటుంబాలు ఒకరికొకరు రక్త సంబంధాలు ఉండటము వలన వీరికి ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన చక చక పనులు జరుపుకుంటారు.అనే అభిప్రాయాలు ప్రతి సామాన్య ప్రజల నాలుక నుంచి వస్తున్న మాటలు. పార్టీనీ నమ్ముకున్న కొంత మంది సామాన్య ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు.నాయనపల్లె రెవెన్యూ గ్రామంలో సుమారు 400 ఎకరాలు భూ ఆక్రమణ : నాయన పల్లె రెవెన్యూ గ్రామంలో బద్వేల్ ఎమ్మెల్సీ డీసీ గోవిందా రెడ్డి , తమ్ముడు సత్య నారాయణ రెడ్డి, మండల (జడ్పిటిసి) , మరియు అతని పెదనాన్న కొడుకు పెద్ద సత్య నారాయణ రెడ్డి , అతని అనుచరులు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్వే నంబర్ 129 -1, 130 , 217 144 , 310 ,లలో 400 ఎకరాలు , భారీగా ప్రభుత్వ భూములు, కొండ పోరంబోకు భూములు, వాగులు , వంక్కలు భూ ఆక్రమణలకు పాల్పడిన ఘటన రాష్ట్రం మొత్తం చర్చించుకునే విధంగా జరిగింది. మరి కొంత మంది ఏకంగా పారెస్ట్ భూములను సైతం ఆక్రమించుకొని రాత్రికి రాత్రి దుక్కి దున్ని సాగు చేసి అరటి పంటలను సైతం పండించుకుంటున్నారు. వీరికి కొంత మంది రెవెన్యూ అధికారులు అండా కూడా పుష్కలంగా ఉన్నట్లు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ , బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్, మండల తహసిల్దారు , రెవిన్యూ అధికారులు వచ్చి భూ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అని హెచ్చరించి , సంబంధిత సర్వే నెంబర్లలో నోటీస్ బోర్డు పెట్టి విద్యుత్ కనెక్షన్లు తొలగించడం జరిగింది. అయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరటి పంట కాపాడుకోవడానికి సరి కొత్త ఎత్తుగడ్డలు సృష్టించారు. ఆయిల్ ఇంజన్లతో అరటి పంట సాగు చేస్తున్న అటు వైపు ఏ ఒక్క రెవిన్యూ అధికారి కన్నెత్తి చూసిన చూసిన సందర్భాలు లేవు. ఈ మధ్య కాలంలో ఓ ప్రముఖ పత్రికలో వార్త ప్రచురణ అవడంతో మండల తాహాసిల్దారు నోటీస్ బోర్డు సమీపంలో అన్యాక్రాంతం ప్రభుత్వ భూములు పరిశీలించి వెళ్లరే తప్ప వీరిపై చర్యలు శూన్యం. రెవిన్యూ అధికారులు పగలు పూట వెళ్లే భూ ఆక్రమణలకు పాల్పడిన అరటి పంటలు సాగు చేస్తున్న వారు రాత్రి సమయాల్లో అరటి పంటలకు ఆయిల్ ఇంజన్లతో సాగు చేస్తున్నట్లు సమాచారం.భూ ఆక్రమణల నిరోధక చట్టం వీరికి వర్తించదా : రాష్ట్రంలో ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములు , ప్రైవేటు భూములు, కొండ పోరంబోకు భూములు, కుంటలు , చెరువులు, మరియు పట్టాదారు భూములు ఆక్రమణలకు పాల్పడిన వారికి తగిన గుణపాఠం చెప్పాలా , అలాంటి కఠిన శిక్షలు విధించి , భారీ జరిమానాలతో చెక్ పెట్టేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు , నారా చంద్ర బాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఈ మధ్య కాలంలో మంత్రివర్గం లో కీలక నిర్ణయం తీసుకున్నది. భూ కబ్జాదారులకు భారీ జరిమానా ,14 ఏళ్ల జైలు శిక్ష వేయు నుంది. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం ఉన్న భూ ఆక్రమణల నిరోధక చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాత చట్టం కన్నా కొత్త చట్టం మేలు అనుకుంటే ఈ చట్టాలన్నీ ధనికులకు , అధికార బలం , ప్రజా ప్రతినిధులకు చేకూర్చే విధంగా ఉన్నదని అభిప్రాయం ప్రతి సామాన్య ప్రజల నుంచి వస్తున్న మాటలు. పాత చట్టం1982 ను రద్దు చేసి దాని స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కొత్త బిల్లుకు అసెంబ్లీలో మంత్రి మండలిలో ప్రవేశపెట్టి ఆమోదం కూడా తెలిపింది. పాత చట్టం పట్టణ ప్రాంతంలోని ఆస్తులకే పరిమితము అవగా కొత్త చట్టం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు, పట్టా భూములు రక్షణకు వీలుంటుంది. భూ ఆక్రమణ దారులకు 10 నుంచి 14 ఏళ్ల వరకు జైలు





శిక్ష , పరిహారం, భూమి విలువలతో పాటు జరిమానా విధించునున్నారు. దీనికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తాము అన్నారు. కానీ ఆచరణలో మాత్రం కనపడలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చేసుకొని భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై భూ ఆక్రమిత చట్టం కింద కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తెర ముందు సైనికులు . . కథ నడిపేది ప్రజా ప్రతినిధులు. . ! దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో పోరాటం చేసి వచ్చిన జవాన్ల సేవలకు గుర్తుగా ప్రభుత్వము, ఐదు ఎకరాల లోపు ప్రభుత్వ భూమి భూ పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ కొంతమంది రాజకీయ నాయకులు, మాజీ సైనికులకు పేర్ల బినామీ పేర్లతో పట్టాలు సృష్టించి తదనంతరం వారి పేర్ల మీద నుంచి రాజకీయ నాయకులు కొట్టేయడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేసినట్లు వెలుగులోకి వచ్చిన ఉదాంతలు చెబుతున్నాయి. నాయన పల్లె రెవెన్యూ గ్రామంలో కలస పాడు మండలం , చెన్నుపల్లె , గొరపల్లె గ్రామాలకు చెందిన కొంత మంది మాజీ సైనికుల పేర్ల మీదుగా గత ప్రభుత్వం హయాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బద్వేల్ వైఎస్సార్ ఎమ్మెల్సీ డీసీ గోవిందా రెడ్డి, తమ్ముడు సత్య నారాయణ రెడ్డి, మండల ( జడ్పిటిసి) , అతని పెద నాన్న కొడుకు పెద్ద సత్య నారాయణ రెడ్డి, ఇద్దరు కలసి సుమారు 30 ఎకరాలు వరకు బినామీ పేర్లతో ఆన్లైన్ చేయించి తదనంతరం ఫ్రీ హోల్డ్ భూములు గా మార్చడం జరిగింది. ఫ్రీ హోల్డ్ కింద మార్చిన రెవెన్యూ అధికారులు ఎవరు అన్నది ఇప్పటికీ అంతుచిక్కడం లేదు. అలా మార్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. భూ అక్రమాలకు పాల్పడటమే కాకుండా కొండ పోరంబోకు , ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంకు పాల్పడి కొంత మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరుల పేర్ల మీదుగా ఉచిత జలసిరి పథకం కింద సుమారు 20 బోర్లను వేసి , అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకొని విద్యుత్ ట్రాన్స్ఫార్లను అమర్చుకోవడం సంఘటన మండలంలో చోటు చేసుకుంది . అలాగే వీరే కొంత మంది మాజీ సైనికుల పేర్ల మీద ఒకొకరికి ఐదు ఎకరాల లోపు గత ఐదేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు మండల రెవెన్యూ అధికారులు కూడా సహకరించినట్లు స్పష్టమవుతుంది.భూములు కేటాయింపు ఎలా : జవాన్లు పదవి విరమణ పొందిన తర్వాత , మూడేళ్ల లోపు భూమి కోసం దరఖాస్తు చేసుకోవాలి. మాజీ జవాన్లు తమ మండల పరిధిలో భూమి గుర్తించి ఆ వివరాలతో జిల్లా సైనిక బోర్డు నుంచి కలెక్టర్ కు దరఖాస్తు చేయాలి. సంబంధిత తాహాసిల్దారు ద్వారా విచారణ చేసి అసైన్మెంట్ కమిటీలో పేరు పెట్టి ఆ తరువాత భూమిని కేటాయిస్తారు. కేటాయించిన భూమి సాగులో ఉండాలి. పదేళ్ల తర్వాత నిరంబ్యముతర పత్రం ( ఎన్ ఓ సి) పొందిన తర్వాత అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. సిపాయి నుంచి హవల్దార్ స్థాయి వారే భూమి కేటాయింపులకు అర్హులు . సుబేదారు నుంచి పై స్థాయిలో పనిచేసిన ఆర్మీ అధికారులకు మన రాష్ట్రంలో ప్రభుత్వ భూములు కేటాయించారు. అర్హత లేకపోయినా కొంత మంది సైనికులు దేశ రక్షణలో ఎన్నికైన వెంటనే భూములు కోసం కొంత మంది అర్జీలు పెట్టుకొని భూములను దక్కించుకోవడం జరుగుతుంది. కొంత మంది రెవెన్యూ అధికారుల తమకు తెలిపిన సమాచారం ఏమనగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమి లేని జవాన్లు తమకు భూమి లేదు అని తమకు ప్రభుత్వము సైనికులు సర్వీసు పూర్తి అయిన తరువాత భూమి కొరకు దరఖాస్తు చేసుకోవాలి , కానీ కొంత మంది సైనికులు తమకు కేటాయించిన సర్వీసు పూర్తి కాక ముందే భూ హక్కులను పొందుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. సైనికులకు ఇప్పుడు కూడా ప్రస్తుతము అన్ని మండలాల్లో సర్వీసు పూర్తి గాక ముందే ప్రభుత్వ భూములను పొందుతున్నారు. వీరికి రెవిన్యూ అధికారులు కూడా చక చక పనులు చేస్తున్నారు సామాన్య ప్రజలకు అవుతే సాగు చేస్తున్న భూములను పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న , ఆన్లైన్ చేయమని వందల సార్లు రెవెన్యూ అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పనులు చేయడం లేదు అనే అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికార్లు సైనికుల పేర్లతో పట్టాలు పొంది తద్వారా ఫ్రీ హోల్డ్ కింద భూములను ఆన్లైన్ చేసుకున్న వారిపై విచారణ చేసి పట్టాలను రద్దు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఉద్యమ పార్టీ ముసుగులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా : ఉద్యమ పార్టీ ముసుగులో కొంత మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాకు కొంత ఆర్థికంగా కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దల నుంచి సముకుర్చునట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కడప కలెక్టర్ మరియు మండల తాహసిల్దారు కార్యాలయం దగ్గర కొంత మంది వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు , నాయకులు, కమ్యూనిస్టు పార్టీ ముసుగులో కొంత మందిని పోగు చేసుకొని ధర్నా చేయడం అందరికీ తెలిసిన విషయమే, అవుతే గతంలో దివంగత ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా డీసీ గోవిందా రెడ్డి , తదనంతరం ఎస్సి రిజర్వుడు అయినపుడు ఎమ్మెల్యే గా కమలమ్మ గెలుపొందడం జరిగింది. వీరి హయంలోనే ఎస్సి , ఎస్టీ బీసీ బడుగు బలహీనర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి మండలంలోని వరికుంట్ల గ్రామానికి చెందిన ఎస్టీ ( యానాది కులం ) వారికి ఉచిత భూ పంపిణీ ద్వారా 2 ఎకరాలు లోపు భూ పంపిణీ చేశారు. కానీ అందులో కొంత మందికి పట్టాలు ఇచ్చి నట్లే ఇచ్చి కొద్ది కాలం తరువాత అగ్రవర్ణాల వారు ఆన్లైన్ ఎక్కించుకోవడం జరిగింది. పేరుకే వరికుంట్ల గ్రామంలో ఉన్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చారు తప్ప ఆన్లైన్ లో మాత్రం లేవు ఈ విషయం పై కొంత మంది ఎస్టీలు (యానాది కులస్తులు) పలు మార్లు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం లభించలేదు. గతంలో విడతలు వారీగా ఇచ్చిన అసైన్ మెంట్ కమిటీలో ఉచిత భూ పంపిణీ సంబంధించి రికార్డులు బయటకు తీసి అర్హులైన వారికి తిరిగి ఆన్ లైన్ చేయవలసిందిగా గ్రామములోని (యానాదులు) ఎస్టీలు కోరుతున్నారు : కూటమి నాయకుల పై పలు భూ ఆక్రమణ ఆరోపణలు : మండలంలో నాయన పల్లె రెవెన్యూ గ్రామంలో సుమారు 100 ఎకరాలు పైగా కొంత మంది రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని కూటమి నాయకులు భూ ఆక్రమణలకు పాల్పడిన ఘటన ఈ మధ్య కాలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతంలో కూడా నాయన పల్లె చెరువును కూడా సుమారు 50 ఎకరాలు వరకు ఆక్రమణకు పాల్పడుటకు ప్రయత్నం చేస్తే అప్పుడు కూడా పలు పత్రికలో రావడంతో రెవిన్యూ అధికార్లు స్పందించి భూ ఆక్రమణ దారుల నుంచి చెరువును అన్యాక్రాంతం కాకుండా కాపాడటం జరిగింది. కానీ నాయన పల్లె గ్రామానికి చెందిన కృష్ణయ్య అనే టిడిపి నాయకుడు నరసాపురం గ్రామానికి చెందిన కొంత మంది రైతుల నుంచి సుమారు 10 ఎకరాల వరకు కొనుగోలు చేసి తరువాత చుట్టు పక్కల ప్రభుత్వ భూమీ , కొండ పోరంబోకు భూములు, ఆఖరికి చెరువు పరిధిలో ఉన్న భూములను సుమారు 100 ఎకరాల వరకు పైగా ఆక్రమించుకొని పలు రకాల పంటలను కొంత మంది తమ బంధువులను అడ్డుపెట్టుకొని అరటి పంటలు పండించుకుంటున్నాడు. జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ అదేశాల మేరకు వీరి ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను నోటీస్ బోర్డు పెట్టీ తరువాత విద్యుత్ కనెక్షన్లు కట్ చెయ్యడం జరిగింది. దాంతో వారు మరో సరికొత్త ఎత్తు వేశారు. ఈ భూములను తాము లక్షల రూపాయలు ఖర్చు పెట్టీ కొనుగోలు చేశామన్నారు. అలాగే కొండ పోరంబోకు భూములకు గతంలో డీ పట్టాలు , పట్టాదారు పాసుపుస్తకాలు, కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. తమకు ఒక అవకాశం ఇస్తే అరటి పంట అయిపోకగానే తిరిగి రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవచ్చు అని రైతులు కోరుతున్నారు . కానీ కొండ పోరంబోకు భూములకు , ప్రభుత్వ భూములకు , నకిలీ పట్టాలు , డీ పట్టాలు ఇచ్చిన రెవిన్యూ అధికారులు ఎవరు అన్నది రైతులు చెప్పడం లేదు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నకిలీ పట్టాలు ఇచ్చిన , రెవిన్యూ అధికారులపై , కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే లక్షలు ఖర్చు చేసి అరటి పంట సాగులో ఉన్న పంటకు విద్యుత్ కనెక్షన్ పునరుద్ధించాలని రైతులు కోరుతున్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

**బాపట్ల - నవభూమి :** అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 58 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





## అర్హులైన దివ్యాంగుల పెన్షన్ తొలగించడం బాధాకరం



**మర్రిపాడు (నవభూమి )న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య అర్హులైన దివ్యాంగుల పెన్షన్ లు తొలగించడం వలన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలివెంగయ్య, దివ్యాంగులు పెన్షన్ కోల్పోయిన మహిళ ఖాదర్పూర్ గ్రామ నివాసి కన్నెమారకాల సుగుణమ్మ తో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ లు రీ వెరిఫికేషన్ పేరు తో మండల వ్యాప్తంగా సుమారు 130 పై చిలుకు గ్రామాలలో పదుల సంఖ్యలో పెన్షన్ లు తొలగించడం జరిగిందన్నారు. తొలిగించి వారందరూ అర్హులైన దివ్యాంగులు కేవలం పెన్షన్లు తొలగించాలని దురుద్దేశం తో దివ్యాంగుల అర్హత శాతం తగ్గించి వారి పెన్షన్ లు తొలగించడం దుర్మార్గమని ప్రస్తుతం అన్హరులు గా పెన్షన్ తొలగించిన దివ్యాంగులు 2014 సంవత్సరం అప్పుడు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నుంచి పెన్షన్ లు తీసుకుంటున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లు తొలగించిన వారికి పునః పరిశీలించ చేసి ప్రతి దివ్యాంగునికి పెన్షన్ ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు . లేని పక్షంలో దివ్యాంగులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

